**కామెడీ కథ**

'రయ్యి'మంటూ ఆటో దూసుకొచ్చి ఇంటి ముందు ఆగిన చప్పుడూ, ఆ వెంటనే 'కయ్యి' మంటూ... ''అలా నిలువు గుడ్లేసుకుని నిట్రాటలా నిలబడి చూస్తావేం? లోపలకి తగలడు'' అన్న అరుపులు వినిపించి అదిరిపడ్డాడు ఆనందరావు. చదువుతున్న పేపర్‌ని అక్కడే పడేసి రెండంగల్లో వీధిలోకి పరిగెత్తుకొచ్చి ఎదురుగా కనిపించిన దృశ్యం చూసి గతుక్కుమన్నాడు.

అక్కడ...

నెత్తిమీదున్న నీళ్ళకుండ బద్దలయినట్లుగా కంటికీ మంటికీ ఏకధారగా ఏడుస్తూ వస్తున్న కూతురు కళ్యాణీ, ఆ పక్కన నిప్పుతొక్కిన కోతిలా ఎగురుకుంటూ వస్తున్న అల్లుడు కిషోరూనూ-

రోజుకో 'కుక్కతద్దినం' పెట్టాల్సొస్తోంది'' కోపంగా అన్నాడు కిషోర్, మంచినీళ్ళు తాగడం పూర్తయ్యాకా గ్లాసుని ఓ మూలకి విసిరి కొడుతూ!

ఆ అరుపుకి ఆనందరావు గుండె గుభిల్లుమంది. కాంతం గుండెల్లో డైనమేట్లు పేలాయి.

# ఘుస్తాబ ఘుమానవిదిబ

'అంభంలో కుంభం... ఆదివారంలో సోమవారంలా ఏవిటి చెప్మా ఈ హడావిడి?' మనసులోనే అనుకున్నాడు ఆనందరావు. పైకిమాత్రం నిబ్బరాన్ని నటిస్తూ అల్లుణ్ణి చూసి పళ్ళికిలించాడు పలకరింపుగా.

''బావున్నారా అల్లుడుగారూ!'' కిషోర్‌కి ఎదురెడుతూ అడిగాడు.

''పిడుగు రాయిలా ఉన్నాను'' కరిచే కుక్కలాగా అరిచేశాడు కిషోర్.

ఇంకోసారి కూడా యధాశక్తి అదిరిపడ్డాడు ఆనందరావు. కన్నీళ్ళతో ఉన్న కూతుర్ని 'కయికూ, బయికూ' లాడుతున్న అల్లుణ్ణి చూసేసరికి అతని మనసు కీడు శంకించింది.

''అసలేం జరిగిందీ?'' అల్లుడూ కూతురూ లోపలకొచ్చి సోఫాలో చతికిల బడ్డాకా సంశయిస్తూనే ఆరా తీశాడు ఆనందరావు.

''నా శార్దం జరిగింది అటుపైన నా పిండాకూడయింది. ముందు నా మొహాన ఇన్ని మంచినీళ్ళు తగలేస్తే తాగి ఆ తర్వాత చెప్పి తగలడతాను'' మరోసారి గయ్యిమన్నాడు కిషోర్.

అప్పుడు కర్తవ్యం గుర్తొచ్చినదాన్లా గబుక్కున లోపలకి పరుగెత్తి మంచినీళ్ళు తెచ్చి అల్లుడికీ కూతురికీ అందించింది ఆనందరావు భార్య కాంతం.

''అసలు మీ కూతురి నెత్తిన ఏ క్షణాన జీలకర్ర బెల్లం పెట్టానో కానీ అప్పట్నుంచే నా కొంప కొల్లేరయింది. కొంగలు తొక్కిన మడుగయింది. ఆపైన కళ్యాణికయితే కళ్ళూ, దాంతోపాటు ముక్కూ కట్టలు తెగిన గోదార్లయ్యాయి.

''అసలేం జరిగిందో వివరంగా చెబుదురూ!'' అర్థించాడు ఆనందరావు.

''పాయింట్‌కే వస్తున్నా! మొన్నోరోజు ఏం జరిగిందో తెలుసా మీకు?'' గర్జించాడు.

''చెప్పకుండా ఎలా తెలుస్తుంది?'' దీర్ఘం తీసింది కాంతం.

''చచ్చు జోకు వెయ్యకండి. చచ్చేంత కోపం వస్తుంది నాకు. ఆ తర్వాత మీ అందర్నీ నమలకుండా మింగేస్తానంతే! ఇంతకీ మొన్నేం జరిగిందో తెలుసా? నేను ఆఫీస్ నుంచి వచ్చేసరికి మీ అమ్మాయి స్టవ్‌మీద కుక్కర్ పెడుతూ కనిపించింది''

''అది అపరాధమెలా అవుతుంది నాయనా?'' అడిగాడు ఆనందరావు అల్లుడి మాటలకు అద్భుతగుల్తూ.

''నా శార్దం! చెప్పేది పూర్తిగా వినకుండా అడ్డగోలు ప్రశ్నలెయ్యొద్దు. ఇంతకీ ఏం చెబుతున్నాను? ఆ! వచ్చేసరికి కుక్కర్ పెడుతోంది. ఆ పూట నేనసలే చచ్చేంత ఆకలి మీదున్నాను. ఆల్రెడీ కుక్కర్ పెట్టేసింది కదా! ఇంక పది నిమిషాల్లో పిండాకూడు ఉడికిపోతుంది. ముద్ద మింగెయ్యొచ్చన్న ఉద్దేశంతో కాళ్ళు చేతులూ కడుక్కుని బట్టలు మార్చుకుని కంచం మంచినీళ్ళతో డైనింగ్ టేబిల్ దగ్గరకి తగలడ్డాను. మీ అమ్మాయి కుక్కర్ పెట్టి పావుగంట గడిచింది. అరగంటయింది. ముప్పావు గంట కూడా ముగిసింది. ఇంతలో...''

''కుక్కర్... 'ఢా'మ్మంటూ పేలిపోయిందా?'' ఆందోళనగా మధ్యలో అందుకుంది కాంతం.

''కాదు... నేనే కుక్కర్ వైపు చూశాను''

''మా అమ్మాయి కుక్కర్ మీద వెయిట్ వాల్వ్ పెట్టడం మర్చిపోయిందా?''

''లేదు...''

''అడుగున నీళ్ళు పొయ్యడం మానేసుంటుంది''

''అసలు స్టవ్వే వెలిగించలేదు'' గయ్యిమంటూ అరిచాడు కిషోర్.

అది విని కళ్యాణి భోరుమంటే ఆమె తల్లిదండ్రులిద్దరూ బిక్కచచ్చిపోయారు.

''అది తప్పెలా అవుతుంది నాయనా?'' అరక్షణం తర్వాత తిరిగి మామూలవుతూ అడిగాడు ఆనందరావు.

''ఇదొక్కటే కాదు, మీ కూతురి ఘనకార్యాలింకా చాలా వున్నాయి''

''చెప్పు మరి''

''మొన్నో రోజు కూరొండింది. ఎం...త...బా...వుందో!'' వ్యంగ్యం, వెటకారం మిళితమైన స్వరంతో హేళనగా అన్నాడు కిషోర్.

ఆ కాస్త ముక్కతోనే తెలిసిపోయింది వాళ్ళకి కళ్యాణి కూర విషయంలో ఏదో పొరపాటు చేసిందని.

''మీ ఆయనకి కోపం తెప్పించే విధంగా ఏం కూరొండావే తల్లీ?'' ఆరా తీసింది కాంతం.

''వంకాయ్!'' ముక్కు ఎగబీలుస్తూ చెప్పింది కళ్యాణి.

''ఏం వేసి వండావు?'' అనునయంగా అడిగాడు ఆనందరావు.

''వంటింట్లో కంటిక్కనిపించినవన్నీ వేశాను ఉప్పుతప్ప'' చావుకబురు చల్లగా చెప్పేసి మళ్ళీ ఘొల్లుమంది కళ్యాణి.

కాంతం, ఆనందరావులిద్దరికీ ఘొల్లుమని నవ్వాలనిపించింది. కానీ కల్లు ఫుల్లుగా తాగిన కోతిలా వున్న అల్లుడు మీదపడి గిల్లుతాడేమోనన్న సందేహం కలిగి ఆగిపోయారు.

''సంసారమన్నాకా ఇలాంటివి సహజం అల్లుడుగారూ! అందునా చిన్నపిల్ల. కొత్త కాపురం. పెళ్ళయి మూణ్ణెల్లు కూడా కాలేదాయె. కాస్తంత సర్దుకోవాలి మరి...'' ఆనందరావు సముదాయించబోయాడు.

''అలాగే. కూరల్లో ఉప్పులూ పులుపులూ మర్చిపోవడం వరకే అయితే అలాగే సర్దుకునేవాణ్ణి. కానీ అక్కడితో ఆగలేదే మీ కూతురి ఆగడాలు''

''ఇంకా ఏం చేసిందేం?''

''ఓరోజు మీ అమ్మాయి నా దగ్గరకొచ్చి


'ఏవండీ... ఇవాళ మీ పుట్టిన్రోజు కదా! పాలకోవా చేస్తానూ!' అంది''

''ప్రేమ అలాగే వుంటుంది మరి'' మురిసిపోతూ అన్నాడు ఆనందరావు.

''నా పిండాకూడులా వుండదూ! చెప్పేది పూర్తిగా వినండి'' పళ్ళు పటపటలాడిస్తూ అన్నాడు.

ఈసారి ఆనందరావు సైలెంటయిపోయాడు.

''కోవాక్కావాల్సిన 'పాల'కోసం ఆటో ఒకటి మాట్లాడుకుని అదెక్కి కూచుని బజారంతా తిరిగింది. పాలయితే దొరకలేదు కానీ ఆటోవాడు మాత్రం ఆటో ఎక్కి కూచుని ఊరంతా తిరిగినందుకు ఫేరంటూ నా గూబ పేలేసి మరీ రెండు వేలుచ్చుకున్నాడు'' ఆవేశంగా చెబుతున్నవాడల్లా... హఠాత్తుగా ఆవేదనలోకి దిగిపోయి, అంతలోనే నిగ్రహించుకోలేనట్టుగా కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు కిషోర్.



''ఆటోకోసం అన్ని డబ్బులు తగలేసి బజారంతా నెంబర్ వన్ పాలకోసం తిరిగావా తల్లీ?'' కూతురి తల నిమురుతూ ప్రేమగా అడిగాడు ఆనందరావు.

''కాదు...'' మెల్లగా చెప్పింది కళ్యాణి.

''ఆవుపాల కోసం అయ్యుంటుంది''

''అదీ కాదు''

''మరి?''

''ఎద్దుపాల కోసం...''

అణుబాంబు నెత్తిన పడ్డట్టుగా అదిరిపోయారు కాంతం, ఆనందరావులు.

''ఎద్దు పాలిస్తుందా?'' అయోమయంగా అడిగాడు ఆనందరావు.

''ఏమో నాన్నా! ఎద్దుపాలతో కోవా చేస్తే ఎంతో రుచిగా వుంటుందని ఏదో పత్రికలో రాశారు. అదేదో చేసి చూపిద్దామనీ...'' బేలగా చెప్పింది.

కళ్ళు పత్తికాయల్లా విప్పార్చి వెర్రెత్తిన వాళ్ళలా అల్లుడి వైపు చూశారు ఆనందరావు దంపతులు. అతనేమో కొరకొరా వీళ్ళ వంకే చూస్తుండడంతో చటుక్కున కళ్ళు దించుకున్నారు.

''ఇక్కడితో అయిపోలేదు. ఇంకా వున్నాయి. మొన్నోరోజు వెరైటీ వ్రతం అంటూ ఓ వ్రతం పట్టింది మీ కూతురు''

''అంటే... కొంపదీసి కనపడ్డవాళ్ళ నెత్తిన కొబ్బరికాయ పగలగొట్టడం లాంటిది కాదు కదా!'' ఆందోళనగా అడిగాడు ఆనందరావు. అప్పటికే అతనికి కూతురి తెలివితేటల మీద అనుమానం వచ్చేసింది మరి.

''అలా అయినా బావుండేది. అదీ కాదు...''

''తొందరగా చెప్పండి అల్లుడుగారూ''

అగస్త్యప్రగడ హేమంత

''వెరైటీ వ్రతం చేసుకోవాలి మార్కెట్‌కి వెళ్ళి ఫ్లవర్స్ పట్రండీ అంది మీ అమ్మాయి...''

''ఏం ఫ్లవర్లడిగావే?'' అల్లుడి మాట పూర్తి కాకుండానే కళ్యాణి వైపు తిరిగి కోపంగా అడిగాడు ఆనందరావు.

'కేలీ ఫ్లవర్స్'' ఠక్కున చెప్పింది కళ్యాణి.

ఆనందరావు అవాక్కయిపోతే కాంతం నోరు వెళ్ళబెట్టింది.

''అయితే మీరు మా అమ్మాయి మీద కారాలూ మిరియాలూ నూరడానికి కారణాలు ఇవేనా?'' తేరుకుంటూ అడిగింది కాంతం.

''ఊహు... అసలు కారణం వేరే వుంది. ఈమధ్య మీ అమ్మాయి కథలు రాయడం మొదలెట్టింది''

''ఏం కథలు రాస్తోంది?''

''వె...రై...టీ...కథలు! హీరోయిన్ 'నారికేళ' కిచెన్‌లో గాడిద



గుడ్డు పగలగొట్టినట్టుగా వేసే ప్రయత్నంలో వుంది. దొడ్లో వున్న గుడ్డి గుర్రానికి పళ్ళు తోముతున్న తాళపత్రో ఏదో గుర్తొచ్చిన వాడిలా చటుక్కున వంటింట్లోకి పరిగెత్తుకొచ్చి, గబుక్కున నారికేళని వాటేసుకుని గాఢంగా ముద్దెట్టుకున్నాడు. ఇంతలో వాళ్ళ అన్యోన్యతని చూడలే

నట్టుగా వీధిలో వున్న అడ్డగాడిద గట్టిగా నవ్వింది. వంటింట్లో ఓ మూలగా పాకుతున్న చీమ తుసుక్కున తుమ్మింది. నారికేళ మనసు కీడును శంకించింది... లాంటి వెరైటీ వెరైటీ కథలు...'' చెబుతూ చెబుతూ ఇక చెప్పలేనట్టుగా గుడ్లనీళ్ళు కుక్కుకున్నాడు కిషోర్.

ఆ కథనీ అందులోని పేర్లనీ వింటుంటే ఆనందరావుకి కడుపులో దేవినట్టయింది.

''ఇంతేనా... ఇంకా ఏమైనా...''

''అక్కడితో ఆగితే బావుండేది. కవిత్వం కూడా మొదలెట్టింది. ఇది రాసిన కవిత్వం పొరపాట్న ఎవడైనా చదివాడా... వాడిక చచ్చాడన్న మాటే!'' అన్నాడు.

ఈసారి వింటున్న శ్రోతలిద్దరికీ గుండె ఆగినంత పనయింది.

''ఏదీ... రెండు కవితలు చెప్పు. గుండె చిక్కబట్టుకుని వింటాను'' భయం భయంగా కూతురి వైపు చూస్తూ అడిగాడు ఆనందరావు.

''కవితలు రాయడం తప్పా నాన్నా?'' అమాయకంగా అడిగింది కళ్యాణి.

''కాదమ్మా! జనాన్ని 'హరీ' మనిపించే టైపు కవిత్వం రాయడం తప్పు. ఇంతకీ నువ్వు రాసే కవితలు ఏ టైపువి తల్లీ?'' ఆరా తీశాడు.

''ఒకటైపు కాదు నాన్నా! అన్ని రకాలూనూ'' వెలిగిపోతున్న మొహంతో చెప్పింది కళ్యాణి.

''మచ్చుకి రెండు చెప్పు''

''హైద్రాబాద్‌లో ఉన్నాయెన్నో సందులు!

సందు సందునా ఉన్నాయి పందులు'' చెప్పి తండ్రి ముఖంలోకి చూసింది.

'వింటుంటేనే వస్తున్నాయి వాంతులు' లోలోపల గొణుక్కున్నాడు ఆనందరావు.

''ఊ.. తర్వాత?'' నిబ్బరంగా ఉండడానికి ప్రయత్నిస్తూ అడిగాడు.

''చుట్టూ పీచుంటే కొబ్బరికాయ
ఏమీ లేకుంటే వెలక్కాయ!''

''నా తలకాయ'' కాంతం పైకే అనేసింది ఉండబట్టలేక.

''ఆగకుండా నడిస్తే లాగుతాయ్ కాళ్ళు
ఒక్క చరుపు చరిస్తే జలదరిస్తుంది ఒళ్ళు''

''ఊచి పుచ్చి ఒక్కటిస్తే బైర్లు కమ్ముతాయ్ కళ్ళు
ఆ వెంటనే గవ్వల్లా రాల్తాయ్ పళ్ళు'' ఒళ్ళు మండిపోతుంటే అక్కసుగా అనేశాడు ఆనందరావు.

''ఇలా అయితే నేనిక చెప్పను'' బెదిరించింది కళ్యాణి బుంగమూతి పెడుతూ.

''ఒద్దు... చెప్పద్దు... ఈ కవిత్వం విన్నవాడే కాదు, చదివిన వాడు కూడా చస్తాడు. అంచేత నువ్వికా కవిత్వం చెప్పద్దు'' వెర్రెత్తినట్టుగా అరిచాడు ఆనందరావు.

''నిజమే! ఇన్నాళ్ళూ ఎలాగో ఓపిక పట్టాను. కానీ ఇక నావల్ల కాదు. అంచేత మీ అమ్మాయితో నేను కాపురం చెయ్యలేను. కనుక నాకు విడాకులిప్పించండి. బలుసాకు తింటూ బతికేస్తాను'' ఘొల్లుమన్నాడు కిషోర్.

అతని దుఃఖం చూసి అటు ఆనందరావూ, ఇటు కాంతం ఇద్దరూ కదిలిపోయారు.

''అల్లుడిగారి బాధ చూస్తుంటే నా కడుపు తరుక్కుపోతోంది. ఇక నువ్వు కవిత్వం రాయడం మానెయ్యవే తల్లీ!'' కూతుర్ని అర్థించాడు.

బిత్తరపోయింది కళ్యాణి తండ్రి మాటలకి.

''కన్నతండ్రివి, కూతురి అభివృద్ధిని కాంక్షించాల్సినవాడివి. సినిమాల్లో కామెడీ విలన్‌లా ఇలా నువ్వే నాకు అడ్డుపడితే ఎలా?'' కోపంగా అడిగింది.

ఆనందరావుకి చిర్రెత్తుకొచ్చింది. అయినా తమాయించుకున్నాడు.

''అయితే ఇప్పుడేం చెయ్యమంటావ్?'' అడిగాడు.



''ఆయనకింత గడ్డిపెట్టు''

''ఎందుకు?''

''నా అభివృద్ధికి అడ్డుపడుతున్నందుకు''

''అంటే నువ్వు కవితలు రాయడం...''

''...మానను'' ఖరాఖండీగా చెప్పింది కళ్యాణి.

ఆనందరావుకి పిచ్చికోపం వచ్చేసింది. ఆ కోపంలోనే తనూ ఆశువుగా కవితలు చెప్పడం మొదలెట్టాడు.

''గుడ్డి గుర్రం సకిలించినప్పుడే
అడ్డగాడిద ఓండ్ర పెడుతుంది'' ఆవేశంగా చెప్పాడు.

తెల్లబోయింది కళ్యాణి. ''నాన్నా!'' ఆందోళనగా పిల్చింది.

''గుడ్లుమీద ఈకల్లేనప్పుడు
పిల్ల బొచ్చుతోనే వుంటుంది''

కడుపులో దేవినట్టయింది కళ్యాణికి.

''బొచ్చు కుక్కపిల్ల కాటుకి
పిచ్చికోతి కరవడమే మందు'' నాన్‌స్టాప్‌గా చదివేశాడు.

''ఆపు నాన్నా!'' అర్థించింది.

కానీ ఆనందరావు ఆగలేదు.

''దున్నపోతుకి డెలివరీ అయినప్పుడు
కోడిపుంజు గుడ్డుతో పథ్యం పెట్టాలి''

''నాన్నా!'' అరిచింది.

''గుడ్డుపెట్టడం గాడిద వంతు
పొదగడం గంగిరెద్దు వంతు'' ఆనందరావు ఇంకా చెబుతూనే వున్నాడు. కానీ కళ్యాణే ఇక వినలేనట్టుగా ధామ్మని స్పృహ తప్పి కిందపడిపోయింది.

అది చూసి కిషోర్, కాంతం కంగారుపడ్డారు. కానీ ఆనందరావు మాత్రం భయపడలేదు.

ఈ దెబ్బతో దీనికి బుద్ధొచ్చే వుంటుంది. ఇక మా అమ్మాయి మళ్లీ కవిత్వం చెప్పదు. మీరు నిర్భయంగా వుండండి'' అల్లుడికి భరోసా ఇచ్చాడు ఆనందరావు.

''అదీ నిజమే'' వంతపాడి ముందుక్కదిలింది కాంతం, కళ్యాణి మొహం మీద నీళ్ళు చల్లి స్పృహ తెప్పించేందుకు.

ఏ బాధయినా తనదాకా వస్తే కానీ తెలీదు కదా!

*

## గ్లామర్ పెరిగిన అల్ఫానా్స

**సినిమాలో ఒకే ఒక్క పాటలో కనిపించినా చాలు జనాల్ని విపరీతంగా ఆకట్టుకోగల నృత్యతార అల్ఫానా్స. త్వరలో రిలీజ్ కానున్న 'మాఫియా కింగ్' చిత్రంలో ఈమె కుర్రకారుని బ్రహ్మాండంగా ఆకర్షించే పాటలో కనిపించబోతోంది. అల్ఫానా్స గతంలో కంటే ఇప్పుడు మరింత గ్లామర్‌గా కనిపిస్తోందని సినీ జనాలు అంటున్నారు. అయితే పెళ్లి అల్ఫానా్స గ్లామర్‌ని పెంచిందన్నమాట.** -మానస